క్లుప్తంగా

ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి

ఎంపీడీఓ శ్రీనివాస్



ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండలంలోని జాజి తండా పంచాయతీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధిహామీ ద్వారా మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడత మంజూరైన వారు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పుణ్యదాస్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, తండావాసులు పాల్గొన్నారు.

పింఛన్లు పెంచాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మనోహరబాద్(తూప్రాన్): వికలాంగుల పింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆంజనేయులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు పెంచకపోవడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు లక్ష్మి, కవిత, రాము తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వృక్షాబంధన్

పెద్దశంకరంపేట(మెదక్): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆర్ఎస్ఎస్ పర్యావరణ పరిరక్షణ ప్రాంత బాధ్యులు శ్రీకాంత్, చంద్రశేఖర్, రాధాకృష్ణలు అన్నారు. సోమవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో వృక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, చెట్లను, నీటిని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం, జిల్లా పర్యావరణ ప్రముఖ్ రవివర్మ, ఆర్ఎస్ఎస్ బాధ్యులు శైలేష్, సీతారం, సతీష్‌గౌడ్, ఉపాధ్యాయులు సత్యకుమార్, సిద్దిరాములు, దయానంద్, హన్మండ్లు తదితరులున్నారు.

పీసీసీ చీఫ్‌కు శుభాకాంక్షలు



మహేశ్‌కుమార్‌గౌడ్‌కు మొక్కను అందజేస్తున్న ఆంజనేయులుగౌడ్

నర్సాపూర్: పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మెదక్ డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి సోమవారం నాటికి ఏడాది పూర్తయినందున సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నివాళి



సోమిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆపరేటర్లు

నర్సాపూర్ రూరల్: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన నల్గొండ జిల్లా తుంగతుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఈ- పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ఎలిమేటి సోమిరెడ్డి మృతి బాధాకరమని ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు అన్నారు. సోమవారం నర్సాపూర్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ వైద్య శ్రీనివాస్, ఈ పంచాయతీ ఆపరేటర్లు సంధ్య, శ్రావణి, నర్సింలు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

రేగోడ్(మెదక్): రేగోడ్ పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిగా జియాఉద్దీన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికలు అయ్యేంత వరకు పర్సన్ ఇన్‌చార్జిగా కొనసాగుతానని, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

మత్తళ్లు.. పరవళ్లు



మత్తడి దూకుతున్న గోమారం పెద్ద చెరువు



అలుగు పారుతున్న గూడూర్ బ్రహ్మసముద్రం చెరువు

చెరువులు, కుంటల్లో జలకళ సంతరించుకుంది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు చెరువులు, కుంటలు నిండి ఈ సీజన్‌లో మూడోసారి మత్తడి దూకుతున్నాయి. కాగా గోమారం- నవాబుపేట ప్రధాన రోడ్డుపై వరద నీటి ప్రవాహం వల్ల రాత్రి రాకపోకలు నిలిచిపోయాయి. – శివ్వంపేట(నర్సాపూర్)

రైతులకు నోటీసులు



నోటీసులు అందజేస్తున్న ఆర్ఐ కిషన్

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గుండ్లపల్లిలో ట్రిపుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు ఆర్ఐ కిషన్ సోమవారం నోటీసులు అందజేశారు. ప్రభుత్వ సాయంతో పాటు అదనంగా ఆర్థిక సాయానికి సంబంధించి రైతుల నుంచి వివరాలు సేకరించారు. 23 మంది రైతులకు సంబంధించి 35 ఎకరాలు రహదారిలో పోతున్నట్లు ఆర్ఐ చెప్పారు.

దివ్యాంగుల పెన్షన్లు పెంచాలి



చిన్నశంకరంపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టిన దివ్యాంగులు

చిన్నశంకరంపేట(మెదక్): ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై సోమవారం రాస్తారోకో చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయ ముట్టడికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ధర్నా నిర్వహించి తహసీల్దార్ మాలతికి వినతి పత్రం అందించారు. దివ్యాంగుల సంఘం నాయకులు గోపాల్, కృష్ణ, దత్తు, ఎమ్మార్పీఎస్ నాయకుడు మురళి, బీజేపీ నాయకులు రాజు, మంజుల పాల్గొన్నారు. అలాగే నార్సింగి తహసీల్దార్ గ్రేసిబాయికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో శ్రీధర్, శ్రీనివాస్, కుమార్ ఉన్నారు.

చేగుంటలో..

చేగుంట(తూప్రాన్): దివ్యాంగుల పింఛన్లు ఆరు వేయిలకు పెంచాలని చేగుంట తహశీల్దార్ శ్రీకాంత్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నిలుపుకోవాలన్నారు. సాయిబాబా, అశోక్, రాములు, శంకర్ పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో..

నర్సాపూర్: ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అధికారులకు వినతిపత్రం అందజేశారు.

తూప్రాన్‌లో..

తూప్రాన్: రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌దారులకు పెన్షన్‌ను పెంచుతామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం పెన్షన్‌దారులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం వద్దులను, వింతంతువులకు ఎన్నికల సమయంలో పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన విషయంను గుర్తు చేశారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచడంతో పాటు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికుల పెన్షన్‌ను రూ. 4 వేలకు పెంచాలని తహసీల్దార్ సహాదేవ్‌కు ఎంఆర్‌పీఎస్ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల ఇన్‌చార్జి దుర్గాదాస్, నాయకులు జగన్, లక్ష్మణ్, స్వామి, బాలయ్య, వికలాంగులు, వృద్ధులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): పింఛను డబ్బులు పెంచాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. ఈ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శివ్వంపేట తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ కమలాద్రికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. దివ్యాంగులు, వృద్ధాప్య, ఒంటరి, బీడీ, గీత, చేనేత వర్గాలకు ఇస్తున్న పెన్షన్ డబ్బులు పెంచాలన్నారు. కార్యక్రమంలో స్వామిగౌడ్, కుమార్, నర్సింహులు తదితరులు ఉన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



చిలప్‌చెడ్: తహసీల్దార్ సహాదేవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

నాణ్యమైన పోషకాహారం అందించాలి



మాట్లాడుతున్న సీడీపీఓ హేమాభార్గవి

నర్సాపూర్ రూరల్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలని నర్సాపూర్ సీడీపీఓ హేమాభార్గవి సూచించారు. సోమవారం నర్సాపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో నర్సాపూర్, కౌడిపల్లి, మనోహరాబాద్, చిలప్‌చెడ్, శివ్వంపేట మండలాల అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు నాణ్యమైన పోషణతో కూడిన విద్యను అందించాలని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని టీచర్లకు సూచించారు.

తూప్రాన్: అంగన్‌వాడీ టీచర్లకు పోషణ్, పఢాయి కార్యక్రమాలపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆరు ఏళ్లలోపు పిల్లల అభివృద్ధికి గురించి అంగన్‌వాడీ టీచర్లు చేయవలసిన కార్యక్రమాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. తూప్రాన్, ఘనపూర్, మనోహరాబాద్, శివ్వంపేట మండలంలోని గోమారం, సెక్టార్ల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు సోమవారం పెద్దశంకరంపేటలో శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పద్మలత మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు ఈ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు.

రామాయంపేట(మెదక్): అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందజేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి స్వరూప సూచించారు. ప్రాజెక్టు పరిధిలోని ఏడు మండలాలకు చెందిన 280 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు సోమవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషణ్ భీ, పఢాయి భీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



కోళాపల్లిలో పంటలను పరిశీలిస్తున్న అధికారులు

పెద్దశంకరంపేట(మెదక్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఆయా గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఎంపీడీఓ షాకీర్‌అలీ తెలిపారు. కోళాపల్లి, మక్తలక్ష్మాపూర్ తదితర గ్రామాల్లో ఈజీఎస్ ఏపీఓ సంతోశ్‌కుమార్, వ్యవసాయ అధికారులతో కలిసి సోమవారం పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పంట చేలల్లో ఇసుక మేటలను తొలగించుకునేందుకు ఉపాధిహామీ ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిదని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ వినీత్, ఈసీ.నవాజుద్దీన్, టీఏ స్వాతి, ఎఫ్ఏ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్

జిల్లా వ్యాప్తంగా సోమవారం హిందీ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో హిందీ ఉపాధ్యాయులు హిందీ వర్ణమాలతోపాటు బోధనోపకరణాలను ప్రదర్శించారు. అలాగే విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హిందీ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.



హవేళిఘణాపూర్(మెదక్): సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థినులు



చేగుంట(తూప్రాన్): హిందీ బోధనోపకరణాల ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈఓ

ప్లాస్టిక్‌ను నిర్మూలించాలి

ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సురేశ్‌కుమార్

కౌడిపల్లి(నర్సాపూర్): ప్లాస్టిక్ వినియోగం పెరగడంతో అనర్థాలు జరుగుతున్నాయని, దానిని నిర్మూలించాలని ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సురేశ్ కుమార్ కోరారు. మండలంలోని రాయిలాపూర్‌లో నర్సాపూర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామంలో ప్లాస్టిక్ వల్ల జరిగే అనార్థాలపై సోమవారం ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. వీధుల్లో పేరుకుపోయిన 95కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి గ్రామ పంచాయతీకి అప్పగించారు. ఈ సందర్భంగా సురేశ్ కుమార్ మాట్లాడుతూ..ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడటంతో నేల, నీరు కలుషితం అవుతందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖులు, పంచాయతీ కార్యదర్శి సలీం, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

దాతలు ముందుకురావాలి

– ఎంఈఓ తారాసింగ్

నర్సాపూర్ రూరల్: దాతలు విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం అభినందనీయమని ఎంఈఓ తారాసింగ్ అన్నారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్ బంజారాహిల్స్‌కు చెందిన హరికిషన్ అగర్వాల్ కుటుంబ సభ్యులు స్పోర్ట్స్ డ్రెస్సులు, పరీక్ష ప్యాడ్లు, స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే గ్రామీణ ప్రాంతంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాంబాబు, ఉపాధ్యాయులు మల్లయ్య, శంకర్ రావు, యోగేశ్వర రావు, సిఆర్పి రాధాగోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ డ్రెస్సులు, పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు

సాంకేతికతను వినియోగించుకోవాలి



బూర్గుపల్లిలో డ్రోన్ల పనితీరును పరిశీలిస్తున్న అధికారులు

పెద్దశంకరంపేట(మెదక్): రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని వ్యవసాయాధికారి కృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని బూర్గుపల్లిలో రైతు మల్లిఖార్జున్ పంట పొలానికి సోమవారం డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగుమందు పిచికారీ చేయడాన్ని ఆయన పరిశీలించి పలు సూచనలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తక్కువ ఖర్చుతో రైతులు డ్రోన్ల ద్వారా ఎక్కువ ఎకరాల్లో పిచికారీ చేయవచ్చన్నారు. ఏఈఓలు మమత, అఖిల్, వినీత్ ఉన్నారు.

నష్ట పరిహారం అందజేత

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని శ్రీరామ స్పిన్నింగ్ మిల్లులో ఇటీవల జరిగిన ప్రమాదంలో కాళ్లకల్‌కు చెందిన గానుగు రవి గాయపడ్డాడు. వైద్యఖర్చుల నిమిత్తం గ్రామస్తులు, తూప్రాన్ సీఐ, మనోహరాబాద్ ఎస్ఐల సహకారంతో పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడగా రూ.8 లక్షల నష్ట పరిహారం అందించేందుకు ముందుకువచ్చారు. ఇందుకు సంబంధించిన చెక్కును సోమవారం కంపెనీ ప్రతినిధులు బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో సురేశ్, సతీష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులది కీలక పాత్ర



చేగుంటలో సన్మానం పొందిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు

చిన్నశంకరంపేట(మెదక్): సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని చిన్నశంకరంపేట తహసీల్దార్ మాలతి అన్నారు. సోమవారం చిన్నశంకరంపేట ఎంఆర్‌సీ హావరణలో ఎంఈఓ పుష్పవేణి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులను గొప్పవారులుగా తీర్చిదిద్దే ప్రధాన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. అందుకే గురువు స్థానం గొప్పదని చెప్పారు. అనంతరం మండలంలోని 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు సాయిరెడ్డి, శ్రీనివాస్‌రావు, గాలయ్య, శ్రీనివాసరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, యూనియన్ నాయకులు శివప్రసాద్ సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో..

చేగుంట(తూప్రాన్): విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఎంపీడీఓ చిన్నారెడ్డి అన్నారు. చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంఈఓ నీరజ, ప్రధానోపాధ్యాయులు అమరశేఖర్‌రెడ్డి, చంద్రకళ, కృపాకర్‌రెడ్డి, కృష్ణారావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు లక్ష్మణ్, వెంకటేశ్, పాండు, వెంకట్‌రాంరెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ బీజేపీ రాష్ట్ర చీఫ్‌ను కలిసిన నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును ఆ పార్టీ మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్‌గౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించినట్లు వారు తెలిపారు.

◆ 17న విరాట్ విశ్వకర్మ యజ్ఞం

నర్సాపూర్ రూరల్: ఈనెల 17న పెద్దచింతకుంట శివారులోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద విశ్వకర్మ యజ్ఞం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ, మనుమయ సంఘం సభ్యులు నరేందర్ చారి, కపాచారి సోమవారం తెలిపారు. ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. యజ్ఞంలో పాల్గొనే కుటుంబ సభ్యులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

◆ సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జిగా ఫయాజొద్దీన్

రామాయంపేట(మెదక్): స్థానిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జిగా ఫయాజొద్దీన్ నియమితులయ్యారు. ఈమేరకు ఆయన సోమవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీఈవో పుట్టి నర్సింహులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

◆ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా ఎండీ గౌస్

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండల విశ్రాంత ఉగ్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఎండీ గౌస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహ అధ్యక్షుడుగా విద్యసాగర్, ఉపాధ్యక్షుడిగా ప్రతాప్, విజయరాణి, ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథం, సహాయ కార్యదర్శిగా యాదగిరి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పుష్పవేణి, ప్రచార కార్యదర్శిగా శ్రీరాములు, ఆర్థిక కార్యదర్శిగా వెంకట్‌రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

◆ విశ్వకర్మ జయంతికి ఆహ్వానం

నర్సాపూర్: విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవానికి రావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డిని విశ్వకర్మ నాయకులు సోమవారం ఆహ్వానించారు. ఆమెను కలిసి ఆహ్వాన పత్రం అందజేసి ఈనెల 17న మండలంలోని పెద్దచింతకుంట సమీపంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో చేపట్టే జయంతి ఉత్సవాలలో పాల్గొనాలని కృపాచారి తదితరులు ఆమెను కోరారు.

◆ టెక్నాలజీతో ప్రయోజనం

పెద్దశంకరంపేట(మెదక్): రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలని ఏఓ కృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని బూర్గుపల్లిలో రైతు మల్లికార్జున్ పంట పొలానికి డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగుమందు పిచికారీ చేయడాన్ని ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈఓలు మమత, అఖిల్, వినీత్ తదితరులున్నారు.

◆ చెరువు మరమ్మతులు చేపట్టండి

అల్లాదుర్గం(మెదక్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు స్థానిక కోమటికుంట చెరువుకు గండిపడటంతో మరమ్మతులు చేపట్టాలని రైతులు తహసీల్దార్ మల్లయ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో తమ సొంత డబ్బులతో పనులు చేయించామన్నారు. భారీ వర్షాలకు కట్ట కోతకు గురవ్వడంతో కుంట కింద రైతులు నష్టపోతున్నామని వాపోయారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

◆ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపాధి

చేగుంట(తూప్రాన్): పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి అన్నారు. కళాశాలలో చేరిన నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా కలిసిమెలిసి చదువుకోవాలన్నారు. అనంతరం సీనియర్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

◆ సిద్దిపేట రోడ్డు పునరుద్ధరణ

నిజాంపేట(మెదక్): ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రామాయంపేట , సిద్దిపేట రోడ్డులో నిజాంపేట మండలం నందిగామ వద్ద రోడ్డు కుంగిపోయి రాకపోకలు స్తంభించాయి. 18 రోజులుగా రాకపోకలు స్తంభించడంతో వందలాది మంది ప్రయాణికులు ఇబ్బందులపాలయ్యారు. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు చొరవతో జాతీయ రహదారులశాఖ అధికారులు సదరు బ్రిడ్జి పక్కనే తాత్కాలిక రోడ్డు నిర్మించగా, సోమవారం వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి.